క్లుప్తంగా

ప్రధాని మోదీకి స్వాగతం

విమానాశ్రయం(గన్నవరం): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బుధవారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం(గన్నవరం)కు విచ్చేశారు. విజయవాడలో జరగనున్న రోడ్‌షోలో పాల్గొనేందుకు ఆయన తిరుపతి నుంచి సాయంత్రం 6.26కు ఇక్కడికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ప్రధాన మంత్రికి బీజేపీ రాష్ట్ర నాయకులు ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి, సుధీష్ రాంబోట్ల, చిరువోలు బుచ్చిబాబు, సుబ్రమణ్యం అర్మగం, పలువురు టీడీపీ, జనసేన నేతలు స్వాగతం పలికారు. రోడ్డు మార్గం ద్వారా విజయవాడ వెళ్లిన ప్రధాని రోడ్‌షో తర్వాత రాత్రి 8.33 గంటలకు తిరిగి ఇక్కడికి చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ బయలుదేరివెళ్లారు. ప్రధాని పర్యటన సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

గంగానమ్మవారి తిరునాళ్ల ప్రారంభం



నున్న(విజయవాడరూరల్): నున్న గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆర్థిక సహకారంతో నిర్మించిన గంగానమ్మవారి వార్షిక తిరునాళ్ల బుధవారం సంప్రదాయబద్ధంగా ప్రారంభమైంది. ఐదు రోజులపాటు జరిగే తిరునాళ్ల మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవచన, అఖండ దీపారాధన, కలశ స్థాపన అంకురార్పణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మానుపూజ మేళ తాళాలతో అమ్మవారికి గ్రామ పసుపు, కుంకుమ సమర్పణ దేవాలయ ప్రవేశం అనంతరం అష్టోత్తర శత కలశాభిషేకం(108 కలశాలతో), పంచామృత అభిషేకం కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దేవస్థానం అర్చకులు వేణుగోపాల్ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి



గన్నవరం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. సూరంపల్లిలో గ్రామ కన్వీనర్ కందిమళ్ల శ్రీనివాసరావు, మండల వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ పామర్తి మాధవరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు రాయల మహేంద్ర ఆధ్వర్యంలో నమూనా బ్యాలెట్లు పంపిణీ చేశారు. గోపవరపుగూడెంలో సహకార బ్యాంకు చైర్ పర్సన్ కొలుసు పాములు పార్టీ కార్యకర్తలతో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. సర్పంచ్ నల్లూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నమూనా బ్యాలెట్లు అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.

తలసేమియా వంశపారంపర్య వ్యాధి



పెనమలూరు: తలసేమియా వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి అని, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని న్యూ సిటీ బ్లడ్‌బ్యాంక్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మదన్‌మోహన్ అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ మదన్‌మోహన్ మాట్లాడుతూ తలసేమియాకు గురైన వారి శరీరంలో ఉండాల్సిన హిమోగ్లోబిన్ చాలా తక్కువ ఉంటుందన్నారు. దీని వల్ల రోగి బలహీనపడతారన్నారు. ఫోలిక్‌యాసిడ్ ఉన్న ఆహారం తీసుకుంటే తలసేమియా వ్యాధి తగ్గించవచ్చన్నారు. గుడ్డు పచ్చసొన, ఎండిన బీన్స్, చిలకడదుంప, సోయా ఉత్పత్తులు, బఠానీ గింజలు, అరటి పండ్లు తినాలన్నారు. తలసేమియా బాలసేవా పథకం పేద రోగులకు ఆర్థిక సాయం అందిస్తుందని, ఈ పథకం వివరాలకు తనను సంప్రదించాలని సూచించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొల్లా నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ పోలింగ్ స్టేషన్ ప్రారంభం

పెడన: పెడన నియోజకవర్గంలోని మడక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆదర్శ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దడంతో ఈ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం పెడన ఎన్నికల అధికారి పి.వెంకటరమణ ప్రారంభించారు. ఆదర్శ పోలింగ్ కేంద్రంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, దివ్యాంగులకు ఎటువంటి ఏర్పాట్లు చేశారు, పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్ల సౌకర్యార్థం తీసుకున్న చర్యలు తదితర వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఆర్వో వెంకటరమణ మాట్లాడుతూ పెడన నియోజకవర్గంలో రెండు ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో మడక ఒకటి ప్రారంభించామన్నారు. రెండోది పెడన పట్టణంలోని ఎంపీపీ స్కూలు (బంగ్లా స్కూలు)లోని 117వ బూత్‌ను ఆదర్శ పోలింగ్ స్టేషన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమం జగన్ ఘనతే

వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్

హనుమాన్‌జంక్షన్ రూరల్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా విప్లవాత్మక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ కొరారు. బాపులపాడు మండలంలోని మడిచర్ల, మల్లవల్లి గ్రామాల్లో బుధవారం ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు ఆయనకు ఎదురేగి సాదర స్వాగతం పలికారు. అడుగడుగునా ఆయనకు విశేష ఆదరణ లభించింది. ఆయా గ్రామాల్లో ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముమ్మరంగా పర్యటించారు. ప్రతి వీధిలోనూ మహిళలు మంగళహారతులు పడుతూ ఆయనపై అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో వల్లభనేని వంశీ మాట్లాడుతూ వలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గన్నవరం ఎమ్మెల్యే, మచిలీపట్నం పార్లమెంట్ స్థానాలను అఖండ మెజార్టీతో గెలిపించాలని వంశీ కోరారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, జేసీఎస్ మండల కన్వీనర్ ఆవిర్నేని శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, పార్టీ నాయకులు చెరుకూరి శ్రీనివాస్, చల్లగుళ్ల జ్ఞాన సాయి సత్యనారాయణ, పుట్టా మదన్‌మోహన్, షేక్ తానీషా పాల్గొన్నారు.



మడిచర్లలోవల్లభనేని వంశీకి అభయాంజనేయ స్వామి చిత్రపటాన్ని అందిస్తున్న గ్రామస్తులు

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం

ఉంగుటూరు: సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని గన్నవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గారపాడు, పొణుకుమాడు, ఆనందపురం, పొట్టిపాడు, నారయ్య అప్పారావుపేట, తేలప్రోలు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు ఆయనకు ఎదురేగి సాదర స్వాగతం పలికారు. తీన్‌మార్ డప్పు వాయిద్యాలు, పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, పూలవర్షం కురిపిస్తూ వంశీకి అపూర్వ స్వాగతం పలికారు. జై జగన్, జై వంశీ అంటూ నినాదాలు చేస్తూ అడుగడుగునా ఆయనకు బ్రహ్మరథం పట్టారు. యువత పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావులకు ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివ



ప్రచార వాహనంపై నుంచి అభివాదం చేస్తున్న వంశీ, దుట్టా సీతారామలక్ష్మి, శివభరత్‌రెడ్డి

భరత్‌రెడ్డి, ఉంగుటూరు జెడ్పీటీసీ డాక్టర్ దుట్టా సీతారామలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు వింత శంకర్‌రెడ్డి, ఎంపీపీ వడ్లమూడి సరోజిని, సర్పంచ్‌లు కత్తుల జ్యోతి, నాగరాజు, సుబ్బలక్ష్మి, దిబోర, నాయకులు గుడిసే బాలస్వామి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, ప్రసాద్, సుర్రెడ్డి శ్రీమణిమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు ఓటు.. పేదలకు మేలు

పెనమలూరు: జగనన్నకు ఓటు వేస్తేనే ప్రజలకు రానున్న ఐదేళ్ల పాటు పూర్తి న్యాయం జరుగుతుందని మాజీ ఎంపీపీ బొర్రా కనకదుర్గ అన్నారు. ఆమె బుధవారం పోరంకిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. సమాజంలో ప్రజలకు సామాజిక న్యాయం కేవలం జగనన్నతోనే జరుగుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులు ప్రజలు గమనించి జగనన్నకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కానూరు సనత్ నగర్‌లో 31వ డివిజన్‌లో ఎండీ సిద్దిఖ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. నేతలు గాదె శ్రీకాంత్, జహీర్, ఇమ్రాన్, ముజీబ్, రెహమాన్ పాల్గొన్నారు.

■ కానూరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో జిల్లా పార్టీ కార్యదర్శి చాంద్‌బాషా మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలను జగనన్న ఆదుకున్నారన్నారు. నేతలు షేక్ ఖాదర్, పఠాన్ అహ్మద్, రబ్బాని, దారం ప్రసాద్, వాహెబ్, ఫారూక్ పాల్గొన్నారు.

■ యనమలకుదురులో 71 బూత్ ప్రాంతంలో అష్రఫ్, కోసూరి నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో షేక్ సలీం, గుమ్మడి నాగరాజు, లంకా కోటేశ్వరరావు, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.



సనత్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకుడు సిద్దిఖ్

■ 75, 76 బూత్ ప్రాంతంలో నేతలు ఈడే గోపాలకృష్ణ, కర్రా ఆదిశేషారావు, నిమ్మల వెంకటనాయుడు, లుక్కా సాయి, సంబర పోలురాజు, పరుశురామ్, అమీర్, సతీష్ ఎన్నికల ప్రచారం చేశారు.

ప్రజల ఆదరణతో అఖండ విజయం తథ్యం

రామవరప్పాడు: సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్నీ వర్గాలను ఆదుకున్నారని, ప్రజల నుంచి వస్తున్న అపూర్వ ఆదరణే జగనన్నను మళ్లీ సీఎంగా అఖండ విజయం చేకూరుస్తుందని గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామవరప్పాడులో సర్పంచ్ వరి శ్రీదేవి, జెడ్పీటీసీ సువర్ణరాజు, పార్టీ నాయకులు, ఎంపీటీసీ, వార్డు సభ్యులతో కలిసి కోట్లు ఇంటింటికీ పర్యటించి సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా కోట్లు మాట్లాడుతూ పేదల ప్రభుత్వమైన వైఎస్సార్ సీపీకి అపూర్వ ఆదరణ లభిస్తుందన్నారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడిన ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.



రామవరప్పాడులో ప్రచారం నిర్వహిస్తున్న కొమ్మా కోట్లు, జెడ్పీటీసీ సువర్ణరాజు

గ్రామాల్లో ప్రచారాల జోరు

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ నాయకులు బుధవారం ముమ్మరంగా ప్రచారాలు నిర్వహించారు. ఎనికేపాడులో సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, కోనేరు సుబ్బారావు ఆధ్వర్యంలో 4 బృందాలుగా విడిపోయి ప్రధాన గ్రామం, శివాలయం పల్లాలు, కాల్వగట్టు ప్రాంతాల్లో పార్టీ నాయకులు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా డమ్మీ ఈవీఎం మిషన్ల వినియోగంపై కోనేరు సుబ్బారావు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీమోహన్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిడమానూరులో సర్పంచ్ శీలం రంగారావు, వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు పరిమి సింధూర ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గూడవల్లిలో నాయకులు కొలుసు వేణుగోపాల్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి జగనన్న మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఎనికేపాడులో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ మాదు సుబ్బారావు, ఎంపీటీసీలు రాచమళ్ల రత్నకుమారి, గంగుల శ్రీనివాస్, రాచమళ్ల శ్రీనివాసరావు, నిడమానూరులో వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పరిమి వంశీ, ఉప సర్పంచ్ అంకం రామకృష్ణ, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఎనికేపాడులో డమ్మీ ఈవీఎం మిషన్ల ద్వారా అవగాహన కల్పిస్తున్న కోనేరు సుబ్బారావు

కాల్వ కట్ట వాసులకు జగనన్న అండ

పెనమలూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్

పెనమలూరు: కాలువ కట్ట వాసులు ఎటువంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా నివసించాలని, వారికి జగనన్న పూర్తి అండగా ఉంటారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖమంత్రి, పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. మంత్రి బుధవారం రాత్రి యనమలకుదురు నుంచి బందరు కాలువ కట్టపై ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో కాలువ కట్ట వాసులు తమ ఇళ్లు తొలగిస్తారని ప్రతి రోజు నిద్రాహారాలు మాని బిక్కుబిక్కుమని జీవించారన్నారు. అయితే జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత కాలువ కట్ట ప్రజలకు ఎటువంటి ప్రమాదం లేకుంగా భరోసాగా ఉన్నారన్నారు. కాలువ కట్ట వాసులు ఈ ఎన్నికల్లో జగనన్నకు ఓటు వేస్తా రానున్న కాలంలో కూడా ధైర్యంతో ఉండవచ్చని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే కాలువ కట్టల పై నివశించే ప్రజల పరిస్థితి ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.



యనమలకుదురులో కాలువ కట్టలపై ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి జోగి రమేష్

కాలువ కట్టలను అభివృద్ధి చేశాం..

బందరు కాలువ కట్ట పై నివసిస్తున్న పేదల కోసం కాలువ కట్టలపై మౌలికవసతులు కల్పించి అభివృద్ధి చేశామని జోగి రమేష్ వివరించారు. దాదాపు 15 కోట్లు ఖర్చుచేసి కలువ కట్టలపై సిమెంట్ రోడ్లతో పాటు డ్రైనేజీలు వేశామని తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. నేతలు అన్నే శ్రావణ్‌కుమార్, దేవినేని స్మిత, దేవినేని గౌతం, వెలగపూడి వరప్రసాద్, గుమ్మడి విజయ్‌కుమార్, మరీదు శ్రీనివాసరావు, యార్లగడ్డ వీరబాబు, కోసూరి నరేష్‌కుమార్, మధుయాదవ్, అష్రఫ్, లంకా కోటేశ్వరరావు, ఆదిశేషారావు, అనిల్‌రెడ్డి, అమీర్‌ఖాన్, ఈడే గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఇంటింటికీ ఎన్నికల ప్రచారం

విజయవాడరూరల్: మండలంలోని నున్న, పాతపాడు, పి.నైనవరం, అంబాపురం గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించుకోవాలని నాయకులు ప్రచారం చేశారు. గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నున్న గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, గ్రామ ఉపసర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ప్రసాద్‌రెడ్డి, సరోజిని, రవీంద్ర, గిరిజాకుమారి, పంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామంలోని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు 8, 9, 10 వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు.



నున్నలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

■ అంబాపురం గ్రామంలో గ్రామ పార్టీ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్, కో కన్వీనర్ తోడేటి బెంజిమెన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

■ పి.నైనవరం గ్రామంలో గ్రామ పార్టీ కన్వీనర్ దావు వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచి బట్టా సోమయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

■ పాతపాడు గ్రామంలో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు.

అఖండ మెజారిటీ అందించండి



గన్నవరం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌కు మద్దతుగా మండలంలోని దావాజిగూడెంలో ఆ పార్టీ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు రెండు వేల మంది పార్టీ శ్రేణులతో గ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి ప్రదర్శన ప్రారంభమైంది. జై జగన్.. జైజై వంశీ, ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలనే నినాదాలతో హోరెత్తించారు. పార్టీ నేతలు గొంది పరంధామయ్య, కంభంపాటి సాంబశివరావు నేతృత్వంలో జరిగిన ర్యాలీలో ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్‌రాణి పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తున్న వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీ దావాజిగూడెం, రమణమ్మచెరువు, పామర్తినగర్, రాజీవ్‌నగర్, బుద్ధవరం వరకూ కొనసాగింది. ఉపసర్పంచి వేల్పూరి బసవరావు, పార్టీ నేతలు గొంది రాజశేఖర్, గొంతెన రాజ్‌కుమార్, కొసరాజు శశిధర్, పైడేశ్వరరావు, రాజశేఖర్, దేవరపల్లి సుశీల తదితరులు పాల్గొన్నారు.

పీఓలు ఎన్నికలు సక్రమంగా నిర్వర్తించాలి

రిటర్నింగ్ అధికారి రాజు

పెనమలూరు: ఎన్నికల్లో పీఓలు, ఏపీఓలు విధులు సక్రమంగా నిర్వర్తించాలని పెనమలూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి.రాజు అన్నారు. పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెనమలూరు నియోజకవర్గానికి చెందిన పీఓలు, ఏపీఓలకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి రాజు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో పీఓలు, ఏపీఓలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రారంభమయ్యే ముందు మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఈవీఎం, వీవీ ప్యాట్ సక్రమంగా ఉన్నాయా లేదో చూసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఉండే ఏజెంట్లకు పాస్‌లు ఉండాలని, నిబంధనల ప్రకారమే పోలింగ్ జరగాలని, ఓటర్లు బహిరంగంగా ఓటు వేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. టెండర్ ఓటు వేయాల్సి వస్తే బ్యాలెట్ ఇవ్వాలన్నారు. రిసెప్షన్ సెంటర్ నుంచి తీసుకు వెళ్లే పోలింగ్ సామగ్రి పోలింగ్ ముగిసిన తర్వాత తిరిగి అప్పగించే వరకు పీవో, ఏపీవోలదే బాధ్యతన్నారు. మూడు మండలాల తహసీల్దార్‌లు ప్రసాద్, రామకృష్ణ, గురుమూర్తిరెడ్డి పాల్గొన్నారు.



పెనమలూరులో శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఆర్‌ఓ రాజు

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

గన్నవరం: స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వరుసగా ఐదో రోజైన బుధవారం కొనసాగింది. ఎన్నికల విధుల్లో ఉన్న 350 మంది ఉద్యోగులకుగాను 227 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. మొత్తం 64.85 శాతం మంది ఓటింగ్‌లో పాల్గొన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 2,036 పోస్టల్ బ్యాలెట్లకుగాను ఇప్పటివరకు 1,540 పోలైనట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్లు పొందిన మిగిలిన ఉద్యోగులు, సిబ్బంది గురువారం సాయంత్రం 5 గంటలలోపు వినియోగించుకోవాలని సూచించారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గీతాంజలిశర్మ పర్యవేక్షించారు.

పోస్టల్ బ్యాలెట్లో 186మంది ఓటింగ్

పెనమలూరు: పెనమలూరు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో బుధవారం 195 ఓట్లకు గాను 186 ఓట్లు పోల్ అయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలో పోలింగ్ కేంద్రాలలో వేయాల్సిన ఓట్లు పెనమలూరులో ఓటు వేయటానికి ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించటంతో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెనమలూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.రాజు తన ఓటు వేశారు. ఓటర్లు ఎక్కువ సంఖ్యలో రావటంతో రాత్రి వరకు పోలింగ్ జరిగింది. నేటితో ఎన్నికల విధుల్లో ఉన్న ఓటర్ల గడువు ముగిసింది. అయితే ప్రధాన మంత్రి బందోబస్తుతో పాటు ప్రోటోకాల్‌లో ఉన్న ఉద్యోగులకు మాత్రం గురువారం ఓట్లు వేయటానికి అవకాశం కల్పించారు.



ఓటు వేసి సిరా గుర్తు చూపుతున్న ఆర్‌ఓ రాజు

నేడు కూడా కొనసాగింపు..

నియోజకవర్గంలో నేడు కూడా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఉంటుందని పెనమలూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.రాజు అన్నారు. ఆయన బుధవారం వివరాలు తెలుపుతూ ప్రధాన మంత్రి బందోబస్తులో ఉన్న పోలీసులకు, అలాగే ప్రోటోకాల్‌లో ఉన్న ఉద్యోగులకు మాత్రమే గురువారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌కు అనుమతి ఇస్తామన్నారు. పెనమలూరు తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్‌కు గడువు ఉంటుందని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈవీఎంలపై అవగాహన

ఉంగుటూరు: మండలంలో పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎంపై ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గుర్తులు, క్రమ సంఖ్య ఉన్న పత్రాలను అందజేశారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యేగా వల్లభనేని వంశీమోహన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా మానికొండ, తరిగొప్పల, ఇందుపల్లి, ముక్కపాడు, వేమండ తదితర గ్రామాల్లో గ్రామ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద అవుటపల్లిలో సర్పంచ్ తిరుపతమ్మ, గ్రామ కన్వీనర్ మాదు సాంబశివరావు, ఇందుపల్లిలో చిలకపాటి రాంబాబు, ముక్కపాడులో బొప్పన సీతారామరాజు, తరిగొప్పలలో నటరాజ్ పాల్గొన్నారు.



పెద్ద అవుటపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ బాణవతు తిరుపతమ్మ

రౌడీషీటర్‌పై కేసు నమోదు

పెనమలూరు: కార్‌వాష్ షెడ్డు యజమానిపై దాడి చేసిన టీడీపీ నాయకుడు, రౌడీషీటర్ షేక్ రెహమాన్, మరో పది మందిపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ పంటకాలువ ప్రాంతానికి చెందిన యార్లగడ్డ ఉమామహేశ్వరరావు కానూరు సనత్‌నగర్‌లో కార్ వాష్ షెడ్డు నిర్వహిస్తున్నాడు. అయితే అదే ప్రాంతానికి చెందిన టీడీపీ నేత రౌడీషీటర్ షేక్ రెహమాన్, తన అనుచరులతో వచ్చి కార్ వాష్ షెడ్డు ముందు తన వాహనం ఆపాడు. తన షెడ్డుకు అడ్డంగా కారు తీయాలని ఉమామహేశ్వరరావు కోరాడు. దీంతో ఆగ్రహించిన రెహమాన్, అతని పది మంది అనుచరులు కార్ వాష్ షెడ్డు యజమాని ఉమామహేశ్వరరావుపై దాడి చేశారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

పేదల పార్టీకి అండగా ఉండండి



గన్నవరం: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌కు మద్దతుగా నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తున్నారు. అల్లాపురంలో సర్పంచి డొక్కు సాంబశివవెంకన్నబాబు ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారం చేశారు. గన్నవరంలో వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, వార్డు సభ్యురాలు సూరం విజయలక్ష్మి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాను గుర్తుకు ఓట్లువేసి వంశీ, సింహాద్రిని గెలిపించాలని కోరారు. బుద్ధవరం, బూతుమిల్లిపాడు, అజ్జంపూడి, కేసరపల్లిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ, మత్స్య సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల సురేష్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. స్థానిక రామ్‌నగర్‌లో సచివాలయ కన్వీనర్ పాగోలు సురేష్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు తెలియజేయాలని కోరారు. కేసరపల్లిలో సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల వంశీమోహన్‌కు మద్దతుగా ప్రచారం చేశారు.